క్లుప్తంగా

రేపు దుకాణ సముదాయ గదుల వేలం

మాచారెడ్డి : మండలంలోని గజ్యా నాయక్ తండా చౌరస్తాలోని శ్రీ వీర హన్మాన్ వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మించిన దుకాణ సముదాయ గదులను బుధవారం వేలం వేయనున్నట్లు ఆలయ ఈవో ప్రభు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 గదులకు గాను 18 గదులకు మాత్రమే వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే రూ. 10వేలు దరావత్ చెల్లించాలని తెలిపారు. వేలపంపాటలో పాల్గొనేవారు రూ. లక్ష చెల్లించాలన్నారు. గదులు దక్కిన వారికి రెండేళ్ల పాటు కాలపరిమితి ఉందన్నారు.

ముమ్మరంగా చెరుకు క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. ఆదివారం నాటికి 2లక్షల 81వేల 599 మెట్రిక్ టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు తెలిపారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అగ్రిమెంట్ చెరుకు ప్రాధాన్యతను ఇస్తున్నామని ఆయన సూచించారు.

జీపీల్లో పన్నులు వసూలు చేయాలి



కామారెడ్డి రూరల్ : మండలంలోని ఆయా జీపీల్లో ఈ నెలాఖరు వరకు 100 శాతం పన్నులు వసూలు చేయాలని ఎంపీవో మలహరి ఆదేశించారు. సోమవారం కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఆయా జీపీల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. మహాలక్ష్మి పథకం వివరాల అర్హులను సేకరించి నమోదు చేయాలన్నారు. విశ్వకర్మ పథకం అర్హులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

'నాగమడుగు' పనుల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్): మంజీరా నది తీరంలో నాగమడుగు ఎత్తిపోతల పనులను సోమవారం బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు పరిశీలించారు. నాగమడుగు ఎత్తిపోతల పనులకు పెద్ద బండరాళ్లు అడ్డుగా ఉండటంతో నిర్మాణ పనులకు ఆటంకంగా ఉన్నాయి. బండరాళ్ల తొలగింపునకు బ్లాస్టింగ్ అనుమతి కోసం కాంట్రాక్టర్ ఆర్డీవో అనుమతి కోరారు. దాంతో ఆర్డీవో నాగమడుగు వద్దకు చేరుకొని బండరాళ్ల తొలగింపుతో కలిగే ఇబ్బందులను తెలుసుకున్నారు. తహసీల్దార్ భిక్షపతి, గిర్దావర్ అంజయ్య, సర్వేయర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంతాయిపేట్‌లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం సోమవారం కొనసాగింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీవీనరసింహారావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని డెయిరీ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఉమాపతి, అధ్యాపకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

జీపీ మాజీ పాలకవర్గానికి సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎండ్రియాల్‌లో సోమవారం జీపీ మాజీ పాలకవర్గాన్ని గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్పంచ్ పాటిమీది సరోజన, ఉప సర్పంచ్ నర్సిములు, వార్డు సభ్యులు కలసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామస్వామి, కార్యదర్శి అనిత, ఎచ్ఎంలు సాయిలు, సంగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

- ఆలయాల్లో భక్తుల పూజలు
- కలశాలతో ఊరేగింపులు
- పెద్దఎత్తున అన్నదానాలు

జిల్లావ్యాప్తంగా మార్కండేయ జయంతిని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కలశాలతో మహిళలు ఊరేగింపు తీశారు. భారీఎత్తున అన్నదానాలు చేశారు.



లింగంపేట పద్మశాలి సంఘంలో మార్కండేయునికి పూజలు చేస్తున్న భక్తులు



రామేశ్వరపల్లిలో..



పిట్లంలో..



బస్వన్నపల్లిలో కలశాలతో భక్తులు



దోమకొండలో..



బాన్సువాడ పట్టణంలో..



బీబీపేటలో మహిళల శోభాయాత్ర



సదాశివనగర్‌లో కలశాలను ఊరేగిస్తున్న మహిళలు



తాండూర్‌లో..



గాంధారిలో..



తాడ్వాయిలోని కృష్ణాజీవాడిలో అన్నదానం



దోమకొండలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



రామారెడ్డిలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



తాడ్వాయి ఉత్సవాల్లో పాల్గొన్న పద్మశాలీ కులస్తులు

బదిలీల తర్వాతే నియామకాలు చేపట్టాలి



భిక్కనూరు గురుకుల పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

భిక్కనూరు : భిక్కనూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉద్యోగులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భోజన విరామంలో పాఠశాల ప్రధాన గేటు వద్ద నిరసన తెలిపారు. పే సర్వీస్ ప్రొటెక్షన్ అమలు చేయాలన్నారు. 2007 రెగ్యులరైన ఉద్యోగస్తులు అందరికి సంస్థలో చేరినప్పటి నుంచి నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు.

ఎల్లారెడ్డి రూరల్: ఎల్లారెడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అధ్యాపకులు సోమవారం భోజనం విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఐదేళ్లుగా ప్రమోషన్లు బదిలీలు లేవని, జీవో 317 అమలు కాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. భోజన విరామంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : బదిలీలు చేపట్టిన తర్వాతనే నియామకాలు చేపట్టాలని రెగ్యులర్ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రెగ్యులర్ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రజిత, చైతన్య, లలిత, మీనాక్షి, విజయలక్ష్మి, రజిత, వాసవి, శివ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన టీచర్లు నిరసన తెలిపారు. తమ సమస్యలు తీర్చే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

భిక్కనూరులో..

రామారెడ్డి (ఎల్లారెడ్డి) : ఉప్పల్‌వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయతర సిబ్బంది నియామకాలకు ముందే బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. సోమవారం పాఠశాల, కళాశాల ఆవరణలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.



తాడ్వాయి మండల కేంద్రంలో..



ఉప్పల్‌వాయిలో..



ఎల్లారెడ్డి సాంఘిక గురుకుల పాఠశాలలో..

'గృహజ్యోతి' వివరాల సేకరణ



బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలో సోమవారం గృహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారుల వివరాలను విద్యుత్ అధికారులు సేకరిస్తున్నారు. ప్రతిఇంటికీ అధికారులు, సిబ్బంది వస్తారని ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో దేవిదాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పిట్లం(జుక్కల్): మండలంలోని మార్దండ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ రెడ్డి సోమవారం జొన్న, మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జొన్న పంటలో అధికంగా మోగి పురుగు, కత్తెర పురుగు, పేను బంక ఉధృత్తి ఎక్కువ ఉన్నందున పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజెట్ 120 గ్రాములు, ఎసిఫేట్+ఇమీడాక్లోప్రిడ్ 500 గ్రాములు కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. మిర్చి పంటలో తామర పురుగు వల్లపై ముడత ఎక్కువ ఉన్నందున స్పైనోసాడ్ లేదా సయాంట్రానీలిప్రోల్ 240 ఎంఎల్ 200 లీటరు నీటిలో నీటిలో కలిపిపైన తెలిపిన మందుల్లో ఏదో ఒక దానిని పిచికారి చేసి పురుగును నివారించవచ్చు అని సూచించారు.

ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా చరణ్



శంభు చరణ్

కామారెడ్డి టౌన్ : ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వాగ్మారే శంభు చరణ్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నర్కల జానారెడ్డి సోమవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

బీర్కూర్ ఎస్సైగా రాజశేఖర్



రాజశేఖర్

బాన్సువాడ : బీర్కూర్ ఎస్సైగా రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బీర్కూర్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన నర్సింలు కామారెడ్డికి బదిలీ కాగా నిజాంసాగర్ ఎస్సైగా పని చేసిన రాజశేఖర్ బీర్కూర్‌కు బదిలీపై వచ్చారు. శాంతిభద్రతలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్సై అన్నారు.

బిల్లులు చెల్లిస్తేనే మధ్యాహ్న భోజనం

లింగంపేట(ఎల్లారెడ్డి) : మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించే వరకు ప్రభుత్వ పాఠశాలల్లో 13వ తేదీ మంగళవారం నుంచి సమ్మె చేస్తూ వంట చేయడం బంద్ చేస్తున్నట్లు నిర్వాహకులు జిల్లా విద్యాశాఖ అధికారి రాజుకు సోమవారం నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గుడ్డుధర పెంచాలన్నారు. అలాగే ప్రతీనెల 10వ తేదీలోపు మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పెద్ది శివయ్య, రాజు, సురేష్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని నిలిపేస్తున్నట్లు డీఈవోకు నోటీసు అందజేస్తున్న నిర్వాహకులు

రక్తదాన శిబిరానికి స్పందన

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ గ్రామ స్టేజీ వద్ద గల మహిళ డిగ్రీ గురుకుల కళాశాలలో సోమవారం రక్తదాత సమూహం, ఇంటర్నేషనల్ వైస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మర్కల్ మాజీ సర్పంచ్ సంగారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అనిత, వలంటీర్లను విద్యార్థులను అభినందించారు. ఈ శిబిరంలో 36 యూనిట్ల రక్తాన్ని సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక రక్తనిధి కేంద్రం నిర్వాహకులు జీవన్, వెంకటేశ్ పాల్గొన్నారు.



మర్కల్ స్టేజీ వద్ద ఉన్న మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో రక్తదానం చేస్తున్న యువకులు

ఆధ్యాత్మికం

లక్ష పువ్వులతో అర్చన



రాజంపేట: మండలంలోని ఆరేపల్లిలో శ్రీ కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం లక్ష పువ్వుల అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ కైలాస కోటేశ్వర స్వామి ఆలయంలో నెలలోని అమావాస్య తర్వాత వచ్చే మొదటి సోమవారం రోజున ఆలయంలో లక్ష పువ్వుల అర్చనతో పాటు అన్నదానం చేశామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు బల్ల గణపతి, పేర్కా చిన్న సిద్దయ్య, దొడ్లే బాలయ్య, అంకం సిద్దయ్య తదితరులున్నారు.

శివాలయంలో ప్రత్యేకపూజలు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. మహారాజ పోషకుడు పాల్తి స్వరూపరాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివ భిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు తన్నీరు శేఖర్, లద్దూరి లక్ష్మీపతియాదవ్, చిన్నోళ్ల గోపాల్‌రావు, సాయాగౌడ్, కుసుమ రాజారాం, వడ్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన సాయిబాబా ఆలయం



దోమకొండ : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం 29 వార్షికోత్సవ ఉత్సవాలకు ముస్తాబైంది. మంగళవారం ఆలయంలో సాయిబాబాకు ప్రత్యేక పూజ కార్యక్రమాలకు నిర్వహించి భక్తులకు అన్నదానం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కన్న దామోదర్ తెలిపారు.

సైన్స్ వారోత్సవాల్లో బహుమతులు

గాంధారి(ఎల్లారెడ్డి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాతీయ సైన్స్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో గాంధారి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో బహుమతులు పొందినట్లు హెచ్ఎం వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. వక్తృత్వ, పాటల పోటీల్లో కస్తూరి సాత్విక్, మేఘన ద్వితీయ బహుమతులు పొంది జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఎన్‌జీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్టర్నేట్ టు సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనే నాటకాన్ని ప్రదర్శించిన వైష్ణవి, సంజన, శ్రీజ, రశిక, నిస్సి ప్రథమ బహుమతి పొందినట్లు తెలిపారు. ఏకపాత్రాభినయంలో అరవింద్ ద్వితీయ బహుమతి పొందినట్లు తెలిపారు. బహుమతులు ప్రశంసాపత్రాలను డీఈవో రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాం రెడ్డి, ఎన్జీసీ రీజనల్ కో-ఆర్డినేటర్ విద్యాసాగర్ అందించినట్లు హెచ్ఎం ఈ సందర్భంగా తెలిపారు.



విజేతలైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

సంక్షిప్తం

ఉచితంగా శిక్షణ, ఉద్యోగావకాశాలు

కామారెడ్డి అర్బన్ : హైదరాబాద్ యశోద ఆస్పత్రి యశోద ఫౌండేషన్ ద్వారా కనీసం పదోతరగతి పాసైన తల్లిదండ్రులు లేని, పేద యువతీయువకులకు ఉచితంగా భోజన, వసతి, రవాణా, శిక్షణ పుస్తకాలు, నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు యశోద ఫౌండేషన్ మొబైలేజేషన్ మేనేజర్ బి జవహర్ తెలిపారు. యశోద ఫౌండేషన్ ద్వారా కంపెనీ ఉద్యోగం, శిక్షణ కోసం బేసిక్ కంప్యూటర్ కోర్సు, బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులున్నాయన్నారు. వివరాలకు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో నేరుగా లేదా 8790361631, 8790903410 నంబర్లకు సంప్రదించవచ్చని మొబైలేజేషన్ మేనేజర్ సూచించారు.

కళాశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ జూనియర్ కళాశాల రామారెడ్డి 2023- 24కు గాను సంబంధించి మలబార్ గ్రూప్ (గోల్డ్ అండ్ డైమండ్స్) ద్వారా 23 మంది రామారెడ్డి కళాశాల విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ మంజూరు అయినట్లుగా ప్రిన్స్‌పాల్ మధు శ్రీవాత్సవ సోమవారం తెలిపారు. ఒక్క విద్యార్థికి రూ. 10వేల చొప్పున విద్యార్థుల ఖాతాల్లో జమైనట్లుగా తెలిపారు. గతేడాది కూడా ఈ స్కాలర్‌షిప్‌లు వచ్చినట్లుగా పేర్కొన్నారు. ఇన్‌చార్జి రమేశ్ లెక్చరర్ కృషి చేసినట్లుగా వెల్లడించారు. అధ్యాపకులు ప్రసాద్, తిరుపతి, నాగేశ్వరరావు, రాజా గౌడ్ వెంకట్ రాజాగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు వైద్య సిబ్బంది రక్త పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ శాతాన్ని తెలుసుకునేందుకు పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్ సంగీత, డాక్టర్ రవితేజ, ఫార్మసిస్టు సునీత కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం భిక్కనూరు పీహెచ్‌సీ వైద్యులు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు ఆదర్శ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులను అందజేశారు. ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, హెల్త్‌అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం యాదమ్మ, ఆశ వర్కర్లు నీలిమ పాల్గొన్నారు.

సానిటేషన్ పనుల పరిశీలన

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని మిర్జాపూర్‌లో జరుగుతున్న సానిటేషన్ పనులను ఎంపీవో రాము పరిశీలన చేశారు. సానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని వీధులన్ని శుభ్రంగా ఉంచాల్సిన భాధ్యత పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలన్నారు. సానిటేషన్ పనులపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ప్రతి గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన చేయాలన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలి

మాచారెడ్డి : విద్యార్థుల నిర్మాణాత్మక మార్పులపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని లచ్చాపేట ఉన్నత పాఠశాల హెచ్ఎం లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం మండలంలోని అక్కాపూర్, ఎల్లంపేట పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ హెచ్ఎం మంజుశ్రీ, వెంకటాచారి ఉన్నారు.